క్లుప్తంగా

రంజీ క్రీడాకారుడు శ్రీనుకు సన్మానం



రంజీ క్రీడాకారుడు శ్రీనును సన్మానిస్తున్న క్రాంతికుమార్, తదితరులు

నేరేడుచర్ల : హైదరాబాద్ రంజీ టీమ్‌కు సైడ్ ఆర్మ్ త్రోయర్‌గా, రాజస్థాన్, డేహ్రాడూన్ జట్లకు కోచ్‌గా వ్యవహరించిన పాలకవీడు మండలం కోమటికుంటకు చెందిన నెమలి శ్రీనును ఆదివారం నేరేడుచర్లలో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచి క్రికెట్ ఆటపై మక్కువతో శ్రీను అంచలంచెలుగా ఎదగడం ఉమ్మడి నేరేడుచర్లకు ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాశ్, కందిబండ హరిప్రసాద్, డప్పు కళాకారుడు అమరబోయిన సతీష్, రామకృష్ణ, శ్రీను, సతీష్ తదితరులు ఉన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి సిమెంటు బస్తాలు వితరణ



ఆలయ కమిటీ సభ్యులకు రశీదు అందజేస్తున్న వెంపటి లక్ష్మణరావు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా నిర్మించనున్న కల్యాణ మండపం నిర్మాణానికి ఆదివారం పలువురు దాతలు సిమెంటు బస్తాలు అందజేశారు. మన్నెం నిరంజన్‌రెడ్డి 50 బస్తాలు, వెంపటి లక్ష్మణరావు 100 బస్తాలు, మన్నెం సత్యనారాయణరెడ్డి 35 బస్తాలు, నక్క శ్రీను సత్యనారాయణ 50 బస్తాలు, కోదాడకు చెందిన గీతాయిల్ కార్పొరేషన్ 100 సిమెంట్ బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భవురిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కేవీఎస్ఎన్ గుప్త, వందనపు సూర్యప్రకాశరావు, పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



సైదా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

మునగాల : మండలంలోని నేలమర్రి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధ సంఘం) మాజీ అధ్యక్షుడు షేక్ సైదా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం నేలమర్రిలో నిర్వహించిన సైదా సంస్మరణ సభలో పలువురు కార్మిక సంఘం నాయకులు పాల్గొని మాట్లాడారు. అనంతరం సంఘం సభ్యులు ద్వారా సేకరించిన రూ.పది వేలను మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకన్న, మండల అధ్యక్షుడు షేక్ దస్తగిరి, నాయకులు కోల ఆంజనేయులు, అల్లి నాగరాజు, షేక్ సైదా, జానీపాషా, బచ్చలకూరి వెంకన్న, రాంపంగు వెంకన్న, భాషా, సంజీవ, నాగేంద్రబాబు, గోవర్ధన్ పాల్గొన్నారు.

6న చలో కలెక్టరేట్



సమావేశంలో మాట్లాడుతున్న యాకూబు

గరిడేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 6వ తేదీన నిర్వహించ తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, కనీస వేతనం రూ.26 వేలు ఇస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. జీపీ కార్మికుల వేతనాలు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అధ్యక్షులు కొండ సైదులు, బాలకృష్ణ, విశాఖ, గంగరాజు, సిద్ధయ్య, గోపాలకృష్ణ, నరసింహ, వీరబాబు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సోమవారం వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీ విజన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్‌రెడ్డి, సుధగాని నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే వైద్యపరీక్షలకు పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డుదారులు, జర్నలిస్టులు రావాలని తెలిపారు.

పట్టణ ప్రకృతి వనాలపై పట్టింపేది!

- పదేళ్లుగా రూ.10 కోట్ల ఖర్చు
- వనాల గేట్లు కూడా తెరవని సిబ్బంది
- చుట్టూ కమ్మేసిన పిచ్చిమొక్కలు
- కొమరబండలో ఫెన్సింగ్ ధ్వంసం చేసి ఆక్రమించిన కబ్జాదారులు



5వ వార్డులోని పట్టణ ప్రకృతి వనం దుస్థితి

కోదాడ : కోట్ల రూపాయల ప్రజా ధనంతో కోదాడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాల ఆలనపాలనా చూసే నాథుడే కరువయ్యారు. గడిచిన పది సంవత్సరాలుగా హరితహారం పేరుతో కోదాడ మున్సిపాలిటీ నుంచి రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసి లక్షల సంఖ్యలో పట్టణంలో మొక్కలు నాటారు. వాటిలో పట్టుమని పది మొక్కలు బతికిన దాఖలాలు లేవు. మున్సిపాలిటీలోని 35 వార్డుల్లో మొత్తం 35 ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. కొన్ని వార్డుల్లో పట్టణ ప్రకృతి వనాలు, మరికొన్ని వార్డుల్లో మెగా పట్టణ ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. వాటిలో మొక్కలు నాటడంతో పాటు వాటి రక్షణ కోసం చుట్టూ ఫెన్సింగ్, గేట్లు ఏర్పాటు చేశారు. అందుల్లో నాటిన మొక్కలకు నీరు పెట్టడానికి బోరు, విద్యుత్ మోటార్లను కూడా ఏర్పాటు చేశారు. ప్రతి పట్టణ ప్రకృతి వనానికి ఒక బాధ్యుడిని నియమించారు. కొంత కాలం వీటి నిర్వహణ సక్రమంగా ఉన్నప్పటికీ గడిచిన కొంత కాలంగా మున్సిపల్ అధికారులు వాటిని పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. దీంతో అందులో మొక్కలు చనిపోయాయి. పిచ్చిమొక్కలు పెరిగి ప్రకృతి వనాలు అడవిని తలపిస్తున్నాయి.

కొమరబండలో ఆక్రమణ..

పట్టణ ప్రకృతి వనాల్లో ఏర్పాటు చేసిన మోటార్లు కొన్ని చోరికి గురయ్యాయి. మరి కొన్నింటిని కాంట్రాక్టర్లే తీసుకుపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై కనీస పర్యవేక్షణ కొరవడడంతో కోట్ల రూపాయల ప్రజాధనం పక్కదారి పట్టింది. ఇక కొమరబండలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనం ఆక్రమణకు గురైంది. ఇక్కడ ఫెన్సింగ్ ధ్వంసం చేసి కొందరు ఆక్రమణకు పాల్పడ్డారు. దీనిపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసి చేతులు దులుపుకున్నారు. ఇంత వరకు బాధ్యులపై కనీస చర్యలు తీసుకోలేదు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



కోదాడలో కోట్ల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ ఒక్కటి కూడా సక్రమంగా లేదు. దీంతో వాటిలో నాటిన మొక్కలన్నీ చనిపోయాయి. మోటార్లు ఉన్నాయో లేవో కూడా తెలియడం లేదు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

– కుదరవల్లి బసవయ్య, కోదాడ

ఘనంగా సదర్ సమ్మేళనం



నృత్యాలు చేస్తున్న యువకులు

కోదాడ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సదర్ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తొలిసారి కోదాడ ప్రాంతంలో సదర్ సమ్మేళనం నిర్వహించడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి తెప్పించిన దున్నపోతులను ప్రత్యేకంగా అలంకరించి మైదానంలోకి తీసుకొచ్చారు. యువకులు నృత్యాలు చేసి సందడి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు యాదవ సంఘం నాయకులతో పాటు స్థానిక యాదవ సంఘం నాయకులు ఎస్ఎం శ్రీకాంత్, సిద్దూ, అంజియాదవ్, ఈదుల కృష్ణయ్యయాదవ్, ఉపేందర్, కట్టిబోయిన శ్రీనివాస్, చిమట శ్రీనివాస్, గుండెల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవుల పక్షాన సీపీఎం పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

మేళ్లచెరువు : కష్టజీవుల పక్షాన సీపీఎం నిరంతరం పోరాటాలు చేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం మేళ్లచెరువు మండల కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మేళ్లచెరువు మండల మహాసభలో ఆయన పాల్గొని మట్లాడారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రధాని మెడలు వంచామని తెలిపారు. గత ఏళ్ల రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ అరాచకాలను అడ్డుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు పోరాడుతామని పేర్కొన్నారు. అనంతరం పార్టీ మేళ్లచెరువు మండల కార్యదర్శిగా వట్టెపు సైదులు, చింతలపాలెం మండల కార్యదర్శిగా కందుల సుందరమౌళేశ్వరరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, అనంతప్రకాశ్, దుగ్గి బ్రహ్మం, మంఠంపల్లి, హుజూర్‌నగర్ మండలాల కార్యదర్శులు బాలు, హుస్సేన్, నాయకులు శీలం శ్రీను, గుండు సైదులు, పుల్లయ్య, జానివియా, సైదులు, మస్తాన్, వెంకటేశ్వర్లు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో పయనించాలి



బాడీబిల్డర్ రాజుసంజయ్‌ను అభినందిస్తున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్ : యువత సన్మార్గంలో పయనించాలని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రాజుసంజయ్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ రాజుసంజయ్‌ని సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రాజుసంజయ్ డిగ్రీ చదువుతూనే పట్టుదలతో జిమ్‌కు వెళ్లి వ్యాయామం చేస్తూ బాడీ బిల్డర్‌గా రూపొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాడీ బిల్డర్ సంజయ్ గురువు షేక్ మస్తాన్, జిమ్ ట్రైనర్ నెమ్మాది రవి, ఉదారి శ్రీను, శ్రీధర్, అజయ్, అంజి, జగన్, రాంబాబు, రాజుసునీల్, యాకోబ్, విజయ్, రఘు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం



విద్యుత్ సమస్యలపై అధికారులకు దరఖాస్తులు ఇస్తున్న వినియోగదారులు

హుజూర్‌నగర్ : విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేశామని విద్యుత్ డీఈ వెంకటకిష్టయ్య అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ముందు ఉన్న ఎల్‌టీ లైన్ మార్చి కొత్త ఎల్‌టీ లైన్ వేయాలని, విద్యుత్ బిల్లింగ్, తుప్పుపట్టిన ఇనుప విద్యుత్ స్తంభాలు, ఎర్త్ పైపులు మార్చాలని తదితర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. అనంతరం డీఈ మాట్లాడుతూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఏడీ సక్రు నాయక్, ఏడీఈ వెంకన్న, ఈఆర్‌ఓలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డికి శుభాకాంక్షలు



డీఎస్పీకి బొకే అందజేస్తున్న కేజీ టూ పీజీ విద్యా సంస్థల మాజీ చైర్మన్ రమణారెడ్డి తదితరులు

కోదాడ : కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ చూపి కేంద్ర హోం మంత్రి దక్షితా పురస్కారానికి ఎంపిక కావడం కోదాడ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని కేజీ టూ పీజీ విద్యాసంస్థల మాజీ చైర్మన్ గింజల రమణారెడ్డి అన్నారు. కేంద్ర హోంమంత్రి దక్షితా పతకానికి ఎంపికైన డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డిని ఆదివారం కోదాడలోని డీఎస్పీ కార్యాలయంలో ఆయన కలిసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌రావు, కేపీబీవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్లకు ప్రాధాన్యం ఇవ్వాలి



యూనియన్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల : చేతి వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న కార్పెంటర్లకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు కోరారు. ఆదివారం నేరేడుచర్లలోని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కార్పెంటర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన కార్పెంటర్లందరికీ రూ.5 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. శంకరాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మట్టపల్లి విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు బోడ్డుపల్లి సుందరయ్య, నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మల్లాచారి, లింగాచారి, సీతారాములు, జగన్నాథాచారి, వెంకటేశ్వర్లు, సురేంద్రచారి, శ్రీనివాసచారి, వెంకటాచారి, నర్సయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముద్రించిన కరపత్రాన్ని ఆదివారం హుజూర్‌నగర్‌లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగరాజు, చందు, రాంబాబు, బాలు, భిక్షపతి, గోపి, వెంకన్న, నాగరాజు, సైదులు, రాంబాబు, జోసెఫ్, సతీష్, రవి, ఖలీల్, శ్రీను, వెంకటేశ్వర్లు, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వనభోజన మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



కమ్మ కులస్తులకు కరపత్రం అందజేస్తున్న సంఘం బాధ్యులు

చిలుకూరు : కోదాడలో ఈ నెల 10వ తేదీన కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే కార్తీక మాస వన భోజన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం బాధ్యులు కోరారు. ఈమేరకు ఆదివారం చిలుకూరులో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు మామిడి తోటలో కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమ్మ కులస్తులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నలజాల శ్రీనివాస్‌రావు, సాతులూరి హనుమంతరావు, కొడారు బాబు, పొందూరి రమేష్, కొల్లు విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

మఠంపల్లి : మండలంలోని మంచ్యాతండాలో హరిహరపుత్ర అయ్యప్పస్వామి మండల మహా పడి పూజను శనివారం రాత్రి మాలధారులు అయ్యప్ప శరణు ఘోషతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మడత రవి, బత్తుల తిరుపతయ్య గురుస్వాముల ఆధ్వర్యంలో శ్రీస్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. గజ్జెల శ్రీనుస్వామి భజన బృందం ఆలపించిన అయ్యప్ప గేయాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య సభ్యత్వాలు అందజేత



మహిళా సమాఖ్య సభ్యత్వం అందజేస్తున్న నాయకురాళ్లు

చిలుకూరు : మండలంలోని సీతారాంపురం గ్రామంలో మహిళా సమాఖ్య నాయకురాళ్లు ఆదివారం ఆ సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెమిడాల జయసుధ, సాతులూరి అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కమిటీల్లో రాజకీయ జోక్యం ఉండొద్దు



నేరేడుచర్లలో మాట్లాడుతున్న నవీన్‌కుమార్

నేరేడుచర్ల : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కమిటీల్లో రాజకీయ జోక్యం ఉండొద్దు అని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం నేరేడుచర్లలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కమిటీలో కాంగ్రెస్ పార్టీ వారే ఉన్నారని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాజకీయ జోక్యం ఉండవద్దన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందేవిధంగా చూడాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, రాంసైదులు, సతీష్‌కుమార్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని గాంధీపార్కులో మాస్టిన్ కుల హక్కుల పోరాట సమితి సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు నాగేల్లి కిష్టయ్య, రాష్ట్ర కన్వీనర్ నాగేల్లి నర్సయ్య ఆధ్వర్యంలో సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా దర్శనం రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాస్టిన్ కుల హక్కుల పోరాట సమితి సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే ఉపాధ్యక్షుడిగా నాగేల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నాగేల్లి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగేల్లి సైదులు, కార్యదర్శిగా నాగేల్లి గోపి, కోశాధికారిగా నాగేల్లి రాములు, సహాయ కార్యదర్శిగా పొన్నాల అంజి, ప్రచార కార్యదర్శిగా నాగేల్లి మురళి, కన్వీనర్‌గా బత్తిని సతీష్, గౌరవ అధ్యక్షులుగా దర్శనం లింగయ్య, దర్శనం వెంకన్న, గౌరవ సలహాదారులు నాగేల్లి యాదయ్య, నాగేల్లి వెంకన్న, నాగేల్లి రామారావుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అన్నదాతలో వాన గుబులు



మోతెలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు

మోతె : ఆరుకాలం కష్టపడి పండించిన పంట తీర చేతికొచ్చే సమయంలో వానలు రైతులకు గుబులు పుట్టిస్తున్నాయి. ఆకాశంలో మబ్బులు కనబడితేనే అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మోతె మండలంలో వరికోతలు సాగుతున్నాయి. ఇంకా సగానికి పైగా పంట చేనుపైనే ఉంది. దీంతో వర్షం పడితే పంట నేలవాలి నష్టం జరుగుతుంది. అదేవిధంగా కొందరు రైతులు తేమ శాతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం రావడానికి రోడ్లపై ఆరబోస్తున్నారు. కొందరు కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పోసి కాంటాల కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో వర్షం పడితే అంతటా నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. కావున ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేయాలి



గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ రామారావును సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

కోదాడరూరల్ : జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి నూతన చైర్మన్ వంగవీటి రామారావు కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన రామారావుకు ఆదివారం కోదాడ మండలంలోని గుడిబండలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి చొరవతో ప్రత్యేక నిధులు కేటాయించి గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం పీసీసీ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో గత నలభై ఏళ్లుగా పనిచేస్తున్న వంగవీటి రామారావును మంత్రి, ఎమ్మెల్యేలు గుర్తించి తగిన పదవి ఇచ్చి న్యాయం చేశారన్నారు. ఈ సందర్భంగా రామారావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు ముత్తవరపు పాండురంగారావు, ఇర్ల సీతారాంరెడ్డి, రేవూరి వెంకటాచారి, గద్దల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్‌లు నంబూరి సూర్యం, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, నలజాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, కందుల కోటేశ్వరరావు, గంగవరపు లక్ష్మణ్‌రావు, ఇర్ల నర్సింహారెడ్డి, తూమాటి నాగిరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, సాగర్‌రెడ్డి, ఎరగాని లక్ష్మయ్య, కుక్కడపు సైదులు, నాగరాజు, పులి రాజారావు, రఫీ తదితరులు ఉన్నారు.

4, 5 తేదీల్లో సాయి మందిరం వార్షికోత్సవం



వేడుకలకు ముస్తాబైన సాయి మందిరం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరం 23వ వార్షికోత్సవం ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈమేరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని ముస్తాబు చేశారు. 4న ఆలయంలో బాబాకు మంగళస్నానం, సుప్రభాతసేవ, కాగడహారతి, విఘ్నేశ్వర పూజ, అఖండ జ్యోతి ప్రజ్వలన, అఖండ సాయినామ సంకీర్తన, 5న కాగడ హారతి, పంచామృత ఫలరసాలతో ప్రత్యేక అభిషేకం, తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నదానం చేయనున్నారు. వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు రేపాల పురుషోత్తం, కార్యదర్శి మొరిశెట్టి రమణ కోరారు.

పాలకవీడులో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం



చెత్తచెదారంతో పూడిన డ్రైనేజీ

పాలకవీడు : మండల కేంద్రంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. డ్రైనేజీలు పూడిక తీయక పోవడంతో పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఎస్సీ కాలనీలో డ్రైనేజీల పరిస్థితి అధ్వానంగా ఉంది. అదేవిధంగా ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అవస్థలు పడుతున్నారు. విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని సంబంధిత అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు. చాలా చోట్ల సీసీ రోడ్డు ధ్వంసం అయ్యాయని, డ్రైనేజీలు కూలిపోయాయని వాటిని వెంటనే పునఃనిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

మునగాల : మండల కేంద్రం శివారులోని అయ్యప్ప ఆలయం ఆవరణలో గల అన్నదాన వితరణ కేంద్రంలో ఆదివారం 210 మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి తెలిపారు. ఈ అన్నదానానికి మునగాలకు చెందిన నల్లపాటి నాగరాజు కుమార్తె భార్గవి, ఎల్.నవీన్- భవాని, పులి కాశమ్మ మనుమడు పండు, తాడువాయి గ్రామానికి చెందిన కోట వెంకన్న –భాగ్యమ్మ దంపతులు, అందె ఫణీంద్ర దంపతులు సహకరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు పెంటకొట్ల సురేష్, కొమ్ము ఈదారావు, బొబ్బిలి సంజీవరెడ్డి, దాతలు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.